


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 14 జనవరి 2026 7 పేజీలు




ఫిబ్రవరి నెలాఖరు కల్లా భవిత కేంద్రాలన్నీ

## అందుబాటులోకి రావాలి

- అర్హత కల్గిన ప్రతి విద్యార్థికి ఉపకార వేతనం అందేలా చొరవ చూపాలి
- పెండింగ్‌లో ఉన్న సివిల్ వర్క్స్‌ను వెంటనే పూర్తి చేయించాలి
- అధికారులతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ఉద్దేశించిన భవిత సెంటర్ల నిర్మాణాలు, మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి జిల్లాలోని మొత్తం 29 కేంద్రాలు అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, ఎం.ఈ.లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రీ-మెట్రిక్ ఉపకార వేతనాలు, భవిత కేంద్రాలు, కస్తుర్బాగాంధి విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలను కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. బుద్ధి మాంద్యం, మానసిక రుగ్మత వంటివి కలిగి ఉన్న పిల్లలు కూడా సాధారణ విద్యార్థులతో కలిసి చదువుకోవాలనే ఉదాత్తమమైన ఆశయంతో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రభుత్వం భవిత (మిగతా 2లో)



అధికార ప్రతినిధి ఒత్తిళ్లకు

## అధికారులు తలొగ్గారు..

- మేయర్ పీఠం కోసమే ఓట్ల గందరగోళం..
- అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ..

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటుందనే భయంతోనే పాలక పక్షం ఓటర్ల జాబితాను తారుమారు చేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ దిలీప్ కుమార్‌తో భేటీ అయ్యారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో చోటుచేసుకున్న అక్రమాలు, పొరపాట్లపై చర్చించి, అభ్యంతరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే (మిగతా 2లో)





రోడ్డు నియమ నిబంధనలు

## ఖచ్చితంగా పాటించాలి

- ఏఎస్పీ చైతన్య రెడ్డి

**సూర్య- బిక్కనూర్**

ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి వివరించారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలను కోల్పోకూడదని, రోడ్డుపై వెళ్లేటప్పుడు జాగ్రత్త వహించాలని, రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలని, తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా గత సంవత్సరంలో  మండలంలో రోడ్డు ప్రమాదాల వలన మరణించిన వారి కుటుంబాల బంధువుల యొక్క మనోభావాలు, ఇబ్బందుల గురించి వారి ద్వారా గ్రామస్తులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచ్ వాణి వాసు యాదవ్ సహాయంతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ చేసి సర్పంచ్ దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ  సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడే భోగి పండుగ

- పాత అలవాట్లకు వీడ్కోలు.

**సూర్య మోపాల్**

భోగి పండుగ రోజున చిన్న పిల్లలకు సూర్యాస్తమయం లోపు భోగి పళ్ళు పోయాలి. ఉదయం ముగ్గులు, గొబ్బెమ్మలతో పాటు మధ్యాహ్నం బొమ్మల కొలువు ఏర్పాటు చేయాలి. భోజనంలో నువ్వులు అద్దిన సజ్జరొట్టెలు తప్పనిసరి. ధర్మ ప్రవృత్తి గ్రంథం ప్రకారం ఈ రోజు గుమ్మడి కాయ ధానం చేయడం వలన జన్మ జన్మల పాపాలు శశిస్తాయని స్పష్టం చేయ బడింది. భోగి పండుగ రోజున తెల్లవారు జామున పాతకర్రలు, పుల్లలు, పిడకలు, కొబ్బరి మట్టలతో పెద్ద మంటలు అంటారు,వీటినే బోగి మంటలు అంటారు. పాత వస్తువులను అగ్నికి ఆవుతి చేయడం ద్వారా పాత అలవాట్లు చెడు ఆలోచనలను కూడ విడిచి పెట్టి కొత్త జీవనానికి అడుగుపెడతామని  అర్థము గ్రామాల్లో నాలుగు రోడ్ల కూడళ్లలో భోగి మంట వేయడం వల్ల సామూహిక ఐక్యత ఏర్పడుతుంది. నువ్వుల నూనెతో బ్రహ్మరంధ్రం పై రాసి, కుంకుడు కాయ రసం తో తల స్నానం చేయించడం వలన చైతన్యం కలుగుతుందని పెద్దల నమ్మకం.





## రైతు మెడను కోసిన మాంజా...

**సూర్య- నవీపేట్**

మాంజా రైతు మెడను కోసిన ఘటన మండలంలో గల నాళేశ్వర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రైతు ఆర్మూర్ మణికాంత్ మంగళవారం తన ద్విచక్ర వాహనంపై పొలానికి వెళ్లి గడ్డిమోపును తీసుకొని తిరిగి వస్తుండగా స్థానిక ప్రభుత్వ పాఠశాల వద్ద గాలిపటంతో తెగిపడిన ఉన్న మాంజాను గమనించకపోవడంతో మెడకు చుట్టుకొని తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన మణికాంత్ ను హుటాహుటిన నందిపేట్ మండల కేంద్రంలో గల ఆసుపత్రికి తరలించి చికిత్సను అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ శ్రీకాంత్ క్షతగాత్రుడిని పరామర్శించి ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు. మాంజాను పరిశీలించిన ఆయన చైనా మాంజా కాదని మాములు మాంజానే అయినప్పటికీ కలర్ కోటింగ్ తో స్ట్రాంగ్ గా ఉండడం వల్ల తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ వేళ గాలిపటాలు ఎగరవేసే సమయంలో చైనా మాంజా వాడకం నిషేధమని, చైనా మాంజాను తయారుచేసిన, విక్రయించిన, వినియోగించిన నేరమని నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఫిబ్రవరి నెలాఖరు కల్లా భవిత కేంద్రాలన్నీ అందుబాటులోకి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. జిల్లాలో 29 కేంద్రాలకు గాను 7 సెంటర్లు పాత భవనాలలో కొనసాగుతున్నాయని, 7 కేంద్రాలకు కొత్త భవనాలు నిర్మించడం జరుగుతోందని, మరో 15 కేంద్రాలు ఆయా పాఠశాలలకు చెందిన గదులలో నిర్వహిస్తున్నారని తెలిపారు. నూతనంగా చేపట్టిన నిర్మాణాలతో పాటు, మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని కలెక్టర్ సూచించారు. అన్ని వసతులు అందుబాటులో ఉండేలా, నాణ్యతతో పనులు జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారుల కోసం పని చేసే అవకాశం లభించడాన్ని అదృష్టంగా భావిస్తూ, నిర్దిష్ట గడువులోపు పనులు పూర్తయ్యేలా చొరవ చూపాలని అన్నారు. నిధులు అందుబాటులో ఉన్నందున పనులను వేగంగా పూర్తి చేయించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిబ్రవరి నెలాఖరు నాటికి అన్ని సదుపాయాలతో కూడిన భవిత కేంద్రాలు అందుబాటులోకి రావాలని గడువు విధించారు. అవసరమైన వారిని గుర్తించి, తగిన చికిత్స కోసం ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్లకు పంపాలన్నారు. కాగా, ప్రీ–మెట్రిక్ ఉపకార వేతనాలు పొందేందుకు అర్హత కలిగిన ప్రతి విద్యార్థి లబ్ది పొందేలా వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించాలని కలెక్టర్ సూచించారు. పేద కుటుంబాలకు చెందిన డే స్కాలర్ విద్యార్థులకు ఉపకార వేతనం ఎంతోకొంత ఆర్థిక తోడ్పాటును అందిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ప్రతి ఒక్కరితో ప్రీ–మెట్రిక్ ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు చేయించాలని సూచించారు. అవసరమైన వారికి జనన ధృవీకరణ, కుల, ఆదాయ పత్రాలు వెంటదివెంట మంజూరు చేసేలా తహసిల్దార్లను ఆదేశిస్తామని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు ఎంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు సమర్ధవంతంగా అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. భవిత కేంద్రాలతో పాటు కస్తుర్బాగాంధీ బాలికల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, వైద్యరోగ్య కేంద్రాలు తదితర వాటిని క్రమం తప్పకుండా సందర్శిస్తూ పనితీరును పరిశీలించాలన్నారు. విద్యా సంస్థలలో బోధన, బోధనేతర సిబ్బంది అందుబాటులో ఉంటూ సమర్ధవంతంగా పని చేయాలన్నారు. మండల అధికారులతో సమన్వయాన్ని పెంపొందించుకుని ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు పక్కాగా జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని కేజీబీవీలు, ప్రభుత్వ హాస్టళ్ళు, పాఠశాలల్లో తప్పనిసరిగా టాయిలెట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలన్నారు. ముఖ గుర్తింపు విధానం ద్వారా హాజరు ప్రక్రియను కొనసాగిస్తున్నారా అన్నది గమనించాలన్నారు. ఎవరైనా విద్యార్థి ఎక్కువ రోజులుగా గైర్హాజర్ అవుతున్నట్లు గమనిస్తే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తెచ్చి పరిష్కారానికి చొరవ చుపాలన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపడుతున్న సివిల్ వర్క్స్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, డీ.ఈ.ఓ అశోక్, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎం.ఈ.ఓలు పాల్గొన్నారు.

## అయ్యప్ప తిరువాభరణ సేవలో కామారెడ్డి జిల్లా వాసులు.

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



శబరిమల అయ్యప్ప స్వామికి అలంకరించే తిరువాభరణ సేవలో కామారెడ్డి జిల్లా వాసులకు అవకాశం లభించింది. జిల్లాలోని గాంధారి కి చెందిన కులకర్ణి చక్రధర్, అంజాగౌడ్ స్వామి, కొక్కొండ మహేశ్వర్, రాజేశ్వర్ లకు తిరువాభరణ సేవలో పాల్గొనే అవకాశం కల్గింది.జనవరి 12 వ తేదీ నుండి 14 వ తేది వరకు తిరువాభరణ పాదయాత్ర కొనసాగుతుంది.ప్రతి సంవత్సరం సంక్రాంతి రోజున శబరిమల అయ్యప్ప మకర సంక్రాంతి రోజున మూడు సార్లు జ్యోతి రూపంలో దర్శనం ఇస్తారు. అంతకు ముందు పందలం రాజ్యం నుండి అయ్యప్ప తిరువాభరణాలను సుమారు 80 కిలోమీటర్లు కాలినడకన శబరిమల తీసుకోని వచ్చి ఆభరణా లను స్వామి వారికి అలంకరిస్తారు. ఇట్టి పాదయాత్రలో పందల రాజ వంశీయులతో పాటు ప్రతి సంవత్సరం కొందరికి అవకాశం కల్పిస్తారు.ఈ సారి సుమారుగా 4000 వేల మందికి దేవస్థానం బోర్డు అవకాశం ఇచ్చారు. దేశవ్యాప్తంగా వెళ్ళల్లో దరఖాస్తులు రాగా అందులో మన కామారెడ్డి శ్రీ శాస్త అన్నదాన ట్రస్ట్ సభ్యులైన నలుగురికి అదృష్టం వరించింది. ఈ సందర్భంగా తిరువాభరణ సేవలో పాల్గొన్న భక్తులు చక్రధర్, అంజాగౌడ్ స్వామి, మహేశ్వర్, రాజేశ్వర్ మాట్లాడుతూ ఎన్నో జన్మల పుణ్యఫలం కారణంగా ఈ అవకాశం లభించినట్లు తెలిపారు. మాకు ఈ సేవలో పాల్గొనేల ప్రోత్సహించిన అదే విధంగా పందల రాజు వారితో స్వయంగా మాట్లాడిన నాచారం పిఠాదీపతి శ్రీ శ్రీ శ్రీ మధుసూధానానంద సరస్వతి స్వామికి, శ్రీ శాస్త అన్నదాన సేవా సమితి ట్రస్ట్ అధ్యక్షులు గుడిపాటి చంద్రశేఖర్ శర్మ గురు స్వామికి ధన్యవాదాలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి, అక్కు ప్రెసర్ పరీక్షలు

**సూర్య బాల్కొండ**

బాల్కొండ మండలంలోనీ కిసాన్ నగర్ గ్రామంలో మంగళవారం నాడు లైన్స్ క్లబ్ బాల్కొండ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, ఆక్కు ప్రెసెర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు చాకు లింగం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అనుగుణంగా ఈ సేవాలుంటాయని సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి,బాల్కొండ అధ్యక్షులు దినేష్ పటేల్,సభ్యులు బద్దం ప్రవీణ్,రామ రాజు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్ధ్య పనులు ముమ్మరం-- సర్పంచ్

**సూర్య రాజంపేట**




రాజంపేట మండలంలోని నడమి తండా గ్రామంలో మంగళవారం పారిశుద్ధ్య పనులను సర్పంచ్ లక్ష్మి షేర్ సింగ్, ఉపసర్పంచ్ సునీత రమేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపట్టారు. గ్రామంలో పరిశుభ్రత మెరుగుపడేలా మురుగునీటి కాలువల శుభ్రపరిచే పనులు, చెత్త తొలగింపు వంటి కార్యక్రమాలను వేగవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ గ్రామ వీధుల్లో పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించారు.అలాగే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలు, మౌలిక వసతుల లోపాలపై ప్రజల నుంచి వివరాలను తెలుసుకున్నారు. నడమి తండా చిన్న పల్లెటూరైనా సరే, గ్రామ అభివృద్ధిలో ఏ అంశాన్నీ నిర్లక్ష్యం చేయబోమని సర్పంచ్ లక్ష్మి షేర్ సింగ్ స్పష్టం చేశారు. గ్రామంలో ఎదురయ్యే ప్రతి సమస్యను తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను ప్రతి సమస్యకు స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని ఉపసర్పంచ్ సునీత రమేష్ తెలిపారు. గ్రామాభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని పేర్కొంటూ, పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాలు, రోడ్లు వంటి అంశాల్లో దశలవారీగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ ఉపసర్పంచ్ పాలకవర్గ సభ్యుడు తెలిపారు.

## వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సురెన్సు కలిగి ఉండాలి...

**సూర్య బోధన్**




బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సాలూరా మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాలలో అరైవ్ అలైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏసిపి శ్రీనివాస్ రోడ్డు ప్రమాద బాధితులతో ప్రమాదం వలన జరిగిన నష్టం గురించి వివరించారు. ట్రాఫిక్ నియమాల గురించి తెలుపుతూ డ్రైవింగ్ లైసెన్సు మరియు ఇన్సూరెన్స్ గురించి వివరిస్తూ వాటి ప్రాముఖ్యతను తెలిపారు. అందరితో రోడ్డు భద్రత నియమాలను పాటించి, ఇతరుల ప్రాణాలను కాపాడతానని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి, రూరల్ సిఐ విజయ్ బాబు, రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి, సాలూరా పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ ఆలె జనార్ధన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, రోడ్డు ప్రమాద బాదితులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## అధికార ప్రతినిధి ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గారు..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. ఒక వార్డులోని ఓటర్లను కావాలనే మరో వార్డులోకి మార్చారని, అర్హులైన వేలాది మంది ఓట్లను జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. స్థానిక అధికార ప్రతినిధి కనుసైగల్లోనే అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ ముసాయిదాను 'తప్పుల తడక'గా తయారు చేయించారని విమర్శించారు. "మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని సర్వేలు చెబుతుండటంతో, ఓటమి భయంతో అధికార పార్టీ అడ్డదారులు తొక్కుతోందని, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగకుండా అధికారులు పాలక పక్షానికి తొత్తులుగా మారడం సరికాదు" అని ఎమ్మెల్యే మండిపడ్డారు. క్షేత్రస్థాయిలో మరోసారి విచారణ జరిపి, తప్పులను సరిదిద్దాలని, వార్డుల వారీగా ఓటర్ల విభజన శాస్త్రీయంగా ఉండాలని, ఓటర్ల జాబితాను సరిదిద్దకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## ఆన్లైన్ బెట్టింగ్ కు బానిసై మరో యువకుడి ఆత్మహత్య

**సూర్య ఇందూరు**



ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనం ఓ యువకుడి ప్రాణం తీసింది.గత కొద్ది రోజుల జిల్లాలోని రూరల్ నియోజకవర్గం పరిధిలో ఓ యువకుడు బెట్టింగ్ యాప్ లకు బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మరువకముందే అలాంటి ఘటన తాజాగా నిజామాబాద్ జిల్లా లో చోటు చేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి రెంజల్ మండలం కూనెపల్లి గ్రామానికి చెందిన పెరుమండ్ల సంజయ్ (28) గత కొంతకాలంగా బెట్టింగ్లకు బానిసై భారీగా అప్పులు చేశాడు.వాటిని తీర్చలేక,అదనపు డబ్బు కోసం తల్లిదండ్రులను వేధించేవాడు. ఉన్నకాస్తా పోవడంతో మనస్తాపానికి గురైన సంజయ్ మంగళవారం ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.చేతికి అందిన కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదం నిండింది.

## సాంప్రదాయ పండుగలను ఘనంగా జరుపుకోవాలి

**- అడిషనల్ ఎస్పీ**

**సూర్య- బిక్కనూర్**



సాంప్రదాయ పండుగలను ఘనంగా జరుపుకోవాలని, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి చెప్పారు.మండలంలోని జంగంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ వాణి వాసు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను అడిషనల్ ఎస్పీ చైతన్యరెడ్డి సందర్శించి తిలకించారు. ఉత్తమంగా ముగ్గులు వేసిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు,ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్ వార్డు సభ్యులు పావని,అరుణ, జ్యోతి,మడుపు రవి, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రోగులకు మెరుగైన వైద్య సేవల అందించాలి

**సూర్య రెంజల్**



ఆరోగ్య ఉపకేంద్ర పరిధిలో ఉన్న రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సర్పంచ్ క్యాతం యోగేష్ అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని నీలా ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో ఆకస్మిక తనిఖీ, చేసి రికార్డులను పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలను సిబ్బంది ఎప్పటికప్పుడు అందించాలని, సమయపాలన పాటించాలని, రోగులకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ముఖ్యంగా కుక్క కాటుకు సంబంధించిన ఇంజక్షన్లను అందుబాటులో ఉంచి, ప్రాణహాని ప్రమాదాలకు గురికాకుండా చూడాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సాయిలు, ఆరోగ్య సిబ్బంది జానకి, కారోబా రమేష్ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజా బాట కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**




విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, విద్యుత్ శాఖ ఏఈ సంకీర్త్ చెప్పారు. మంగళవారం ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని శివారు ప్రాంతంలో రైతులకు విద్యుత్ సమస్యలపై అవగాహన కల్పించారు. ఏవైనా విద్యుత్ సమస్యలు తలెత్తుతే వెంటనే తమకు సమాచారం అందించాలని, సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది శ్రీకాంతం మాణిక్యం, నాయకులు తక్కల్ల బాపురెడ్డి, విద్యుత్ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రైతుల అవసరాలకు సరిపడా అందుబాటులో యూరియా ఎరువులు

**- కలెక్టర్ ఇలా త్రిపాఠి - ఎరువుల గిడ్డంగి ఆకస్మికంగా తనిఖీ**

**- డ్రోన్ ద్వారా నానో యూరియా వినియోగం ప్రయోగాత్మక పరిశీలన**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో ప్రస్తుత యాసంగి సీజన్ పంటల సాగు కోసం రైతుల అవసరాలకు సరిపడా యూరియా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఎరువుల విషయంలో ఎవరు కూడా ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ ఇలా త్రిపాఠి భరోసా కల్పించారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. గిడ్డంగిలో అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను, స్టాక్ రిజిస్టర్, ఈ పాస్ యంత్రం ద్వారా ఎరువుల అమ్మకాల వివరాలు పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి, సరిపడా ఎరువులు అందుతున్నాయా అని ఆరా తీశారు. యాసంగి సీజన్ కు సంబంధించి జిల్లాలో పూర్తి స్థాయిలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, కోరిన మేరకు ఎరువుల స్టాక్ ను



జిల్లాకు పంపుతున్నారని, ప్రస్తుత యాసంగిలోనే కాకుండా వచ్చే ఖరీఫ్ సీజన్ కు సైతం ఎరువుల కొరత ఉండబోదని కలెక్టర్ రైతులకు సూచించారు. అన్ని ప్రాంతాలలో రైతులకు ఎరువులు అందేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని, సహకార సంఘాలు లేని చోట రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీ చేసేలా, పంట సాగు చేస్తున్న ప్రతి రైతుకు ఎరువులు అందేలా చూస్తామని స్పష్టం చేశారు. అయితే రైతులు ఒకేసారి ఎరువులను కొనుగోలు చేసి అట్టిపెట్టుకోకుండా, తమ అవసరాలకు అనుగుణంగా దశల వారీగా ఎరువులు తీసుకోవాలని హితవు పలికారు. మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని హితవు పలికారు. నానో యూరియా వాడకంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులో ఓ ఆదర్శ రైతు పంట పొలంలో డ్రోన్ ను వినియోగిస్తూ నానో యూరియా ఎరువును పిచికారీ చేస్తున్న విధానాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కలిసి ప్రయోగాత్మకంగా పరిశీలించారు. నానో యూరియా వినియోగంపై ఆసక్తి కలిగిన రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్, జిల్లా వ్యవసాయ అధికారి వీరాస్వామి, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ, స్థానిక అధికారులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ట్రాన్స్ జెండర్ ల పాలాభిషేకం...

**- ట్రాన్స్ జెండర్స్ కి మున్సిపల్ కోఆప్షన్ లుగా, రాజకీయ ప్రాధాన్యత కల్పించడం ప్రజాపాలనకు నిదర్శనం**

**- కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్...**

**సూర్య ఇందూరు**



ట్రాన్స్ జెండర్లకు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా, రాజకీయ అవకాశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిజామాబాద్ ట్రాన్స్ జెండర్స్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ జెండర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి గంగ,ప్రధాన కార్యదర్శి జరీనా బేగం,కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వివక్షత లేని ప్రజా పాలన కొనసాగిస్తున్నారు అనడానికి నేడు ట్రాన్స్ జెండర్స్ కి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇవ్వాలని చేసిన నిర్ణయమే నిదర్శనం అన్నారు. మహిళలతో సమానంగా ట్రాన్స్ జెండర్స్ కి ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు,రేషన్ కార్డులు అందించడం, ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వడం లాంటి సంక్షేమ పథకాలే కాకుండా, సమాజంలో చట్టసభల్లో అవకాశం కల్పించే విధంగా మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా అవకాశం ఇవ్వడం ఆయన చిత్తశుద్ధికి ప్రజాపాలనకి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్స్ నాయకులు శ్యామల, లైలా,అమల, అనేకమంది ట్రాన్స్ జెండర్స్ ల ఓరిగంటి గంగ అధ్యక్షులు. జరీనా బేగం,ప్రధాన కార్యదర్శి. నిజామాబాద్ ట్రాన్స్ జెండర్ వెల్ఫేర్ సొసైటీ పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



అన్ని హంగులతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, వసతి గృహ సముదాయాల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన స్థలాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు. ఆర్మూర్ శివారులోని పిప్రి రోడ్డులో గల స్థలంతో పాటు, అంకాపూర్ శివారులోని స్థలాన్ని స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి అనువైన పరిస్థితులు, అనుకూల వాతావరణం, రవాణా సదుపాయం, విద్యార్థులకు ఏ మేరకు భద్రత ఉంటుంది, నేల స్వభావం తదితర అంశాలను నిశితంగా పరిశీలించారు. సమగ్ర సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధునాతన వసతి, సదుపాయాలతో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని అన్నారు. ఇప్పటికే మంజూరీలు తెలుపబడిన ఆయా నియోజకవర్గాలలో వీటి నిర్మాణాలు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగం సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



భీంగల్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి, ఇంకనూ ఏమైనా సౌకర్యాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలికలకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, ఇతర మెటీరియల్ పంపిణీ జరిగిందా అని వాకబు చేశారు. పెండింగ్ లో ఉన్న సివిల్ వర్క్స్ వేగవంతంగా చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రహారీ గోడ తక్కువ ఎత్తులో ఉండడాన్ని గమనించిన కలెక్టర్, బాలికల భద్రత కోసం వెంటనే ప్రహారీ గోడ ఎత్తు పెంచాలని సూచించారు. అన్ని కేజీబీవీలకు మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేలా చూడాలన్నారు. కస్తూర్బా పాఠశాల ప్రాంగణంలో కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగాధర్ ను ఆదేశించారు. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ సమయ పాలన పాటిస్తూ, పక్కాగా విధులు నిర్వహించాలని సూచించారు. నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ తదితరులు ఉన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..కలెక్టర్

**సూర్య ఇందూర్**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ ఆనందం పంచాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో శుభాలు సమకూరాలని, అనుకున్న కార్యాలన్నీ నెరవేరాలని, ఏడాది పొడుగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని అభిలషించారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి ఇలా త్రిపాఠి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్‌తో చర్చించారు. పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు.జిల్లా అభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ దిశగా తన పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

## లక్ష్మీ కుబేర ఆలయంలో చోరీ..

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ నగరంలోని డబుల్ బెడ్ రూం ప్రాంతం లోని లక్ష్మీ కుబేర ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దొంగలు అలజడి సృష్టించారు. ఆలయ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు విలువైన వస్తువుల కోసం గాలించారు. మంగళవారం ఉదయం ఆలయానికి వచ్చిన అర్చకులు, తాళాలు విరిగి ఉండటం గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఈ మేరకు ఐదో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఆలయంలోని సుమారు రూ.2,000 విలువైన ఇత్తడి మరియు రాగి పూజా సామాగ్రిని దొంగలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు.సీసీ కెమెరాల ద్వారా విచారణ చేపట్టినట్లు తెలిపారు.



## నూతన క్యాలెండర్ 2026 ను ఆవిష్కరించిన సర్పంచ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం పోల్కంపేట్ గ్రామ పాలకవర్గ నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ ఆవిష్కరించారు. మంగళవారం పోల్కంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవర్ణలో పాలకవర్గ సభ్యులతో కలసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్బంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరం 2026 లో గ్రామస్తులంత ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు పాడి పంటలతో సుభిష్టంగా ఉండాలని అన్నారు. గ్రామస్తులకు పేరు పేరున సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లతా విట్టల్,వార్డ్ సభ్యులు బాసు చంద్రయ్య,గురుడు నరేష్ గౌడ్,బండారి వెంకటరెడ్డి,తలారి శ్రీనివాస్, బాసు పోచవ్వ,శాతెల్లి సాయిలు,బాసు సాయిలు, కర్రే సామ్రాట్,బసని సుశీల నల్ల పొచయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పత్రాలు లబ్ధిదారులకు అందజేత

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కాల్ మండలం నల్లూరు గ్రామశీలో తెలంగాణ రేసింగ్ లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన గృహ జ్యోతి పథకం 200 యూనిట్లు ఫ్రీగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి గ్రామంలో ప్రతి ఒక్కరికి గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల కరెంటు ఫ్రీగా ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరికి తెలంగాణ రైసింగ్ కాంగ్రెస్ ప్రభుత్వం సర్టిఫికెట్ కూడా ఈరోజు ప్రతి ఒక్క ఇంటికి ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ బర్కం గంగాధర్ వార్డు సభ్యులు అక్క వత్రి ప్రవీణ్ కుమార్, గంగాధర్ గారికింట్ల ప్రవీణ్, పాల్గొన్నారు.

## కమ్మ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య బోధన్**

నిజామాబాదు కమ్మ సంఘం తరుపున కమ్మ వారి సేవ సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర క్యాలండర్‌ను నిజామాబాదు కమ్మ సంఘ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెంపాటి శివన్నారాయణ, రాష్ట్ర కమిటీ సభ్యులు ముప్పానేని అప్పారావు, నిజామాబాదు జిల్లా కమ్మ సంఘం అధ్యక్షులు అప్పనేని లక్ష్మి, నిజామాబాదు సంఘం డైరెక్టర్ గంటా సాంబశివ రావు, లోకల్ కార్పొరేటర్ ప్రమోద్, మాధవనగర్ గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు రాష్ట్ర కమిటీ తరుపున ధన్యవాదములు తెలిపారు.



# సమ్మె బాటలో నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు...

## - జిల్లా వైద్యశాఖ అధికారిణికి వినతి పత్రం అందజేత

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జనవరి 12రోజున ఎన్ హెచ్ ఎం కమిషనర్ ఆఫీసులో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగినది.

13వ తేదీ రోజున జిల్లా వైద్యశాఖ అధికారిని కామారెడ్డి ఐతీ. విద్య కి సోమవారం రోజునసమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. గత 4 నెలలుగా వేతనాల కోసం ఎదురుచూసి చూసి ఎన్నో ఇబ్బందులు అనుభవించుకుంటూ ఉద్యోగం చేసుకుంటూ ఇటు కుటుంబ పోషణ భారంతో కూడా ప్రజల ఆరోగ్యం కోసం ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులు ఎన్నో కష్టాలు అనుభవించారు. కొంతమందికి దసరా ముందు నుండి సంక్రాంతి వరకు జీతం లేకపోవడంగమనార్హం. ప్రతి పండగ ముందు ఎన్ హెచ్ ఎం ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వకపోవడం చాలా అలవాటైపోయిందని వారు ఏమి చేయలేరని ఆలోచించడం బాధాకరమని



వాపోయారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చాలీ చాలని జీతాలతో ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా కూడా ఉద్యోగం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ పథకాలని పల్లెల వరకి సామాన్య ప్రజల వరకు చేరవేసేది ఎన్ హెచ్ ఎం ఉద్యోగి అని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. వారు తెలిపారు. ఈ నెల 14 తేదీ నుండి 21 తేదీ వరకు నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని వైద్య ఆరోగ్య సేవలను కొనసాగించుకుంటూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది కలగకుండా నిరసనలు తెలియజేస్తామన్నారు. 21వ తారీకు వరకు జీతం పడకపోతే 22 తారీకు రోజు సమ్మెకు దిగుతామని ఎన్ హెచ్ ఎం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు పిలుపు నిచ్చారు. అలాగే దయచేసి ప్రభుత్వాన్ని కోరు కునేది ఏమిటంటే ఇలా వేతనాల కోసం ఇబ్బంది పెట్టకుండా ప్రతి నెల ఒకటో తారీకు నుండి 5వ తారీఖు లోపు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు అందరికీ వేతనాలు నేరుగా బ్యాంక్ అకౌంట్ ద్వారా జీతాలను అందించాలని కోరారు. వెంటనే మా పట్ల ప్రభుత్వం స్పందించాలని కామారెడ్డి ఎన్హెచ్ఎం జేఏసీ డిమాండ్ చేస్తున్నది. డిస్ట్రిక్ట్ ఎన్ హెచ్ ఎం నాయకులు సుమన్, వెంకటరమణ, రాజు, శ్రీకాంత్,పద్మజ, అశ్విని, సుభాషిని శోభ , మౌనిక ,తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అనసూయక్కకు ప్రజాపంథ విప్లవ నివాళి

**సూర్య ఇందూర్:**

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథ) పార్టీ నాయకురాలు కామ్రేడ్ అనసూయక్క ప్రథమ వర్ధంతి సందర్భంగా పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి, ఎన్.ఆర్ భవన్ లో కామ్రేడ్ అనసూయక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. పార్టీ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కామ్రేడ్ అనసూయక్క సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కర్నాటి యాదగిరి గారి జీవిత సహచరిగా, పార్టీ కార్యకర్తగా నిబద్ధతతో జీవించారన్నారు. పెళ్లయిన కొద్దిరోజులకే కామ్రేడ్ యాదగిరి గారు పార్టీకోసం ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేసినా,



అనసూయక్క ఎదురు చెప్పలేదన్నారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో కామ్రేడ్ యాదగిరన్న రహస్య జీవితంలోకి వెళ్ళారని, అటు పోలీసు నిర్బంధాన్ని ఇటు ఆర్థిక కష్టాలను ఓర్చుకొని, కుటుంబాన్ని పోషించిందన్నారు. ఇద్దరు కూతుళ్ళ, కొడుకు కులాంతర, ఆదర్శ వివాహాలను అనసూయక్క సంపూర్ణంగా స్వాగతించారన్నారు. ఎప్పుడూ ఆడంబరాలకు పోలేదన్నారు. పార్టీ ఇచ్చిన అలవెన్స్ లతోనే సర్దుకుంటూ, అతి సాధారణ జీవితం గడిపారన్నారు. జీవితాంతం పార్టీనీ కుటుంబంగా భావించి, పార్టీ పద్ధతిలోనే జీవించారని కొనియాడన్నారు. చనిపోయిన తర్వాత కూడా తన కళ్ళను లయన్స్ క్లబ్ కు, వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం తన శరీరాన్ని దానం చేసి ఆదర్శమయ్యారన్నారు. కామ్రేడ్ యాదగిరన్న జీవిత సహచరిగా, పార్టీ సభ్యురాలిగా కామ్రేడ్ అనసూయక్క జీవితం పార్టీ కుటుంబాల్లోని మహిళలకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, జిల్లా నాయకులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్ ప్రజా సంఘాల నాయకులు ఏ.రవీందర్, వి.గోదావరి, కే.సంధ్యారాణి, కే.భాస్కరస్వామి, రాధ, మేఘన, వర్ష, కే.గణేష్, డి.నవీన్, ఎం.సాయిబాబా, సాయరెడ్డి, సునంద, నర్సక్క, నితిన్, లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఉప్లూర్ గ్రామంలో రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం

**సూర్య కమ్మర్ పల్లి**

కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉప్లూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ




కార్యక్రమాన్ని కమ్మర్‌పల్లి ఎస్ఐ జి.అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శైలేందర్, ఉప సర్పంచ్ ముత్యం ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా 108 అంబులెన్స్ సిబ్బంది కూడా హాజరై, అత్యవసర పరిస్థితుల్లో చేయాల్సిన చర్యలపై ప్రాక్టికల్ డెమో ఇచ్చారు.కార్యక్రమంలో భాగంగా,పాల్గొన్న ప్రజలందరికీ రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించబడింది.గ్రామస్థాయిలో ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ తప్పనిసరి వాడకం, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై విస్తృత అవగాహన కల్పించారు.అదే ప్రాంతానికి చెందిన రోడ్డు ప్రమాద బాధితులు మరియు వారి కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకొని, ప్రమాదాల తీవ్రతను ప్రజలకు వివరించారు.సురక్షిత డ్రైవింగ్ అలవాట్లను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు ఎలా తగ్గించవచ్చో తెలియజేయడంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు బేసిక్ లైఫ్ సపోర్ట్ (దీూా) పద్ధతులపై అవగాహన కల్పించారు.గ్రామ ప్రజలందరినీ రోడ్డు భద్రత బాధ్యతల్లో భాగస్వాములను చేసి, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు.

## పాలకవర్గానికి సన్మానం..

**సూర్య- నవీపేట్**

మండలంలో గల నాళేశ్వర్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికై పదవి బాధ్యతలు చేపట్టిన ఆర్మూర్ లావణ్య, ఉపసర్పంచ్ ఆర్మూర్ శ్రీనివాస్ తో పాటు 12 మంది వార్డు సభ్యులను శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మగ్గరి హన్మండ్లు మాట్లాడుతూ. ముందుగా పదవి బాధ్యతలు చేపట్టిన పాలకవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నాళేశ్వర్ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించి గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరినారు. గ్రామ అభివృద్ధి కొరకు గ్రామంలో గల 20 కుల సంఘాలు తమ వంతు సహాయ సహకారాలు పాలకవర్గానికి ఎల్లవేళల అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు ద్యాగ రాజు, సభ్యులు తోట గణేష్, పుప్పాల శ్రీకాంత్, పిప్పెర శ్రీకాంత్, ద్యాగ గంగాధర్, ఆర్మూర్ భోజన్న, కోనేరు సుదర్శన్, ఎత్తండి పోశెట్టి, లిఫ్ట్ చైర్మన్ పుప్పాల భోజన్న, మాజీ సర్పంచ్ నర్సింగ్ రావు, హన్మండ్లు, సంపత్, సంజీవ్, రాజేశ్వర్, భూమయ్య తో పాటు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి.

### - ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి.

**సూర్య, నాగిరెడ్డిపేట్**



గ్రామీణ యువత చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి కనబరుస్తూ రాణించాలని ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి. అన్నారు. మంగళవారం మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు నీరుడి రాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు రజిత వెంకటరాశీరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి టోర్నమెంట్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సమావేశంలో సిఐ మాట్లాడుతూ గ్రామీణ యువత మద్యానికి బానిస కాకూడదని, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని ఆయన కోరారు. టోర్నమెంట్ల నిర్వహణ ద్వారానే క్రీడాకారుల్లో దాగివున్న ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. మండల కేంద్రంలో నీరుడి రాజు మండల స్థాయి టోర్నమెంట్ ను నిర్వహించడం పట్ల ఆయన రాజును అభినందించారు. ముందు ఇలాగే క్రీడాకారులకు చేయూతనివ్వాలని ఆయన కోరారు. ఈ టోర్నమెంట్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 30 జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్లో మొదటి స్థానంలో నిలిచిన జట్టుకు రూ “ 15, వేల 555. నగదు తో పాటు షీల్డ్ ను, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ “ 11, వేల 111 నగదు తో పాటు షీల్డ్ ను అందజేయనున్నట్టు టోర్నమెంట్ నిర్వాహకుడు రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, నాగిరెడ్డిపేట డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వర్, ఎస్సై భార్గవ్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మురళి గౌడ్, డివిటి కృష్ణయ్య, సంజీవులు, సుధాకర్, ఇమామ్, నరసింహారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ నాగేశ్వర్, వివిధ గ్రామాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వృద్ధురాలిని కాపాడిన పోలీసులు

**సూర్య రెంజల్**

మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వృద్ధురాలని కాపాడినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాల్లోకి వెళితే రెంజల్ మండల కేంద్రానికి చెందిన పెంటావర్క్ కళావతి 65 సంవత్సరాల వృద్ధురాలు ఇంట్లో జరిగిన చిన్నపాటి ఘర్షణకు మనస్థాపానికి చెంది కందకుర్తి త్రివేణి



సంగమ గోదావరి బ్రిడ్జి పై నుండి నదిలో దూకి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేస్తున్నదని సమాచారం తెలియడంతో హుటాహుటిన ఎస్సై మరియు రాశి మహిళా కానిస్టేబుల్ తో కలిసి గోదావరి బ్రిడ్జి వద్దకు చేరుకొని వృదురాలిని కాపాడి ప్రాణాలను కాపాడి ఆమెకు నచ్చజెప్పి, కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం రెంజల్ మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలి కుమారుడు నవీన్ కు మరియు కోడలు నవ్య కు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## అరవై- ఆలైవ్ సురక్షితంగా గమ్యాన్ని చేరండి

**సూర్య బీబీపేట్**

మంగళవారం నాడు కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేష్ చంద్ర ఐ.పీ.స్. ఆదేశాల మేరకు బీబీపేట్ పోలీస్ సిబ్బంది. ఎస్ ఐ విజయ్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించడం. డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించవద్దు. నాలుగు చక్రాల వాహనంలో ప్రయాణించేటప్పుడు ఎల్లప్పుడూ సీట్ బెల్ట్ ధరించడం. మద్యం సేవించి వాహనం నడపవద్దంటూ. ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని కోరారు. చిన్న పొరపాటు వల్ల మన నిండు ప్రాణాలు పోతాయని తెలియజేసినారు.సురక్షత ప్రయాణం చేసి గమ్యం చేరాలని ఒక్కసారి ఆక్సిడెంట్ జరిగితే మన కుటుంబం పెద్దదిక్కును కోల్పోతుందని రోడ్డు ప్రమాదాలు తగ్గించి మనం అందరికి ఆదర్శంగా నిలవాలని గ్రామ ప్రజలకు, నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ సుబ్రహ్మణ్యం, కానిస్టేబుల్స్ రవీందర్, సుప్రియ, ఇంటెలిజెంట్ విభాగం అనిల్ పాల్గొన్నారు.



సూర్య

బుధవారం 14 జనవరి 2026

# ప్రజా రక్షణే పోలీసు ప్రధాన లక్ష్యం

## - రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన. - ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి.

**సూర్య , నాగిరెడ్డిపేట్,**

పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టి విలువైన ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ అరైవ్.. అలైవ్ పేరుతో ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రజా రక్షణే పోలీసు ప్రధాన లక్ష్యమని ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రాజారెడ్డి, స్థానిక ఎస్సై భార్గవ గౌడ్ లో కలిసి గ్రామస్తులకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .ప్రయాణాల్లో అజాగ్రత్త వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించడమే ఈ బృహత్తర కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమం ఈ నెల 13 నుంచి 24వ తేదీ వరకు మొత్తం 10 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీటు బెల్టు ధరించకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ 10 రోజుల ప్రచారంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనల అమలును కఠినతరం చేయడంతో పాటు, వాహనదారులకు భద్రతా ప్రమాణాల పట్ల చైతన్యం కలిగించనున్నారు. ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాద రహిత



సమాజాన్ని నిర్మించగలమని ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి పేర్కొన్నారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతను ఒక ప్రజా ఉద్యమంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. అనంతరం నాగిరెడ్డిపేట్ గ్రామానికి చెందిన నీరుడు పోశెట్టి రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి కోలుకున్న పోశెట్టిని సిఐ రాజారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మన్నె వెంకట్, ఉప సర్పంచ్ బాలాజీ, స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్, పోలీస్ సిబ్బంది, నాయకులు నరసింహారెడ్డి, సాయ గౌడ్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బోధన్ ఓటర్ల జాబితాలో తప్పులు... బిఎస్పి నిరసన

**సూర్య బోధన్**



బోధన్ పట్టణంలోని 38 వార్డులలో ఓటర్ల జాబితాలో అనేక తప్పులున్నాయని బహుజన సమాజ్ పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు షైక్ మొహమ్మద్ ఆధ్వర్యంలో బోధన్ మునిసిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు వినతిపత్రం అందించారు. మంగళవారం సమర్పించిన ఈ వినతి పత్రంలో, సోమవారం విడుదలైన తుది ఓటర్ల జాబితాలో ఒకే పేరుతో రెండు ఓటర్ కార్డులు, చనిపోయిన వారి పేర్లను తొలగించకపోవడం, ఒక వార్డుకు చెందిన వ్యక్తిని మరో వార్డులో చేర్చడం వంటి లోపాలున్నాయని పేర్కొన్నారు. ఈ తప్పులను సరిదిద్ది, కొత్త తుది ఓటర్లజాబితాను విడుదల చేయాలని, లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం

**సూర్య బోధన్**




రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం అరైవ్ అలైవ్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పోలీసు అధికారులు పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బోధన్ పట్టణంలో.. రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందుల పాలయ్యాయని అలాంటి పరిస్థితులు రావొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు బోధన్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతిఒక్క వాహన దారులు ఇంటి నుంచి త్వరగా బయలుదేరాలని.. నిధానంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో బోధన్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, టౌన్ సిఐ వెంకట నారాయణ, ఎస్సై భాస్కరాచారి, డిపో మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

**సూర్య పెద్ద కొడప్గల్**

వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని కాటేపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన తులసి 20 సంవత్సరాలు అనే మహిళ తన భర్త రాందాస్ ప్రతిరోజు తాగి వచ్చి వేధిస్తుండేవాడని, సోమవారం కూడా రాత్రి వేళ ఫుల్లుగా తాగి వచ్చి వేదిస్తుండడంతో భరించలేక రాత్రి 12 గంటల సమయంలో ఇంట్లోని ఫ్యాన్ హుక్కు కు చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టి మృతురాలి తల్లి రుక్కవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ తెలిపారు.

## విజయవంతంగా" అరైవ్... అలైవ్ ".

### -ప్రజల భద్రతే మా లక్ష్యం.. ఎస్పీ రాజేష్ చంద్ర.

**సూర్య కామారెడ్డి టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా తీసుకున్న " ాతీతీఱజవ ాశ్రీఱజవ" ప్రోగ్రామ్ను నిజాంసాగర్ చౌరస్తా లో మంగళవారం ఉదయం 11 గంటలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో వాహనదారులను కోసం చౌరస్తా సిగ్నల్స్ లో లైవ్ ప్రోగ్రాం లో భాగంగా రోడ్డు భద్రత వారవోత్సవాల్లో ప్రజలకు వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజేష్ చంద్ర, ఏఎస్ పి చైతన్య రెడ్డి, టౌన్ సిఐ నరహరి, దేవునిపల్లి ఎస్సై రంజిత్, ఎస్సై బాల్ రడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగంపేట్ లో ప్రజా బాట

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా ముప్కాల్ మండలంలోని నాగంపేట్ గ్రామంలో ఈ రోజు క్షేత్రస్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజల ద్వారా సమస్యలను గుర్తించి అప్పటికప్పుడు మరమ్మత్తులు నిర్వహించి సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, ఏఈ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్ కాంతరావు, ఎస్ఎల్ ఐ రవీందర్ ఎల్ఐ లు నగేశ్, గంగారం, లైన్ మెన్ పీర్య, సిబ్బంది,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన పనులకు తీర్మానం చేసిన సర్పంచ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ తహసిన్ షరీఫ్ అధ్యక్షతన బాడీ సమావేశం నిర్వహించారు. గ్రామంలో నూతన పనులు చేపట్టుటకు పలు తీర్మానాలు చేశారు. బండమీద పశువుల నీటి తొట్టిని మరమ్మత్తులు చేస్తూ, హైస్కూల్ కు సంబంధించిన బోర్ రిపేర్ చేయాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటికప్పుడు మురికి కాలువలు శుభ్రం చేయిస్తూ ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు యాదవ్,పంచాయతీ కార్యదర్శి సావిత్రి రెడ్డి,పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళా భవనం కోసం స్థలం అందజేత

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ లో మూడవ ఇందిరమ్మ మహిళా భవనం కోసం కావలసిన స్థలాన్ని మంగళవారం స్థానికులు అధికారులకు అందజేశారు. మహిళా సమాఖ్య ద్వారా మంజూరైన పది లక్షల రూపాయలతో మహిళా భవనాన్ని నిర్మించనున్నారు. ఉచితంగా ప్రైవేటు స్థలాన్ని సమకూర్చడంలో సహకరించిన మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్ రెడ్డి, లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ జ్ఞాన సాగర్ రెడ్డి లను మహిళా సభ్యులు సన్మానించారు. సర్పంచ్ రామరాజు గౌడ్, ఉప సర్పంచ్ స్వామి,ఏపిఎం గంగారాం, సీసీ జోష్నా తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు..

**సూర్య-నవీపేట్**



మండలంలో గల స్టేషన్ ఏరియా పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామంలో మంగళ ావారం భోగి పండుగ సందర్భంగా సాయిబాబా ఆలయం ఆవరణలో మహిళా మణులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్సాహంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు సాంప్రదాయాలకు అద్దం పట్టేలా అందమైన రంగవల్లుల అలంకరణలతో ముగ్గులు వేసి అలరించగా పోటీలో విజేతల ుగా నిలిచిన ఆడపడుచులకు పాలకవర్గ సభ్యులతో పాటు పంచా యతీ కార్యదర్శి నవ్యశ్రీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు తెలియజేసేలా ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలు ఉత్సాహపడే విధంగా ముగ్గుల పోటీలు నిర్వహించిన పంచాయతీ పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్.కె మూస, ప్రశాంత్, నవీన్, దినేష్, లక్ష్మణ్, ఫిరోజ్, వివోఏ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**సూర్య రెంజల్**

ప్రయాణం చేసే సమయంలో ప్రయాణికులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై చంద్రమోహన్ సూచించారు. మంగళవారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్ మరియు సాటాపూర్ గ్రామాలలో చౌరస్తాల వద్ద రోడ్డు భద్రత వారోత్సవాల్ల భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజామాబాదు పోలీస్ కమిషనర్ గారి ఆదేశాల మేరకు ఆర్రైవ్ అలైవ్ అనే ప్రోగ్రాం లో భాగంగా ప్రజలకు రోడ్డు భద్రత మీద అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలు టూ వీలర్ మీద పోయేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, తాగి వాహనాలు నడపడం,పరిమితికి మించి ప్యాసింజర్లను నింపి ఆటోలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, ఆటో డ్రైవర్లు, యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం

**సూర్య బాల్కొండ/ ముప్కాల్**



జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా మంగళవారం రోజు ఉదయం ముప్కాల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం-రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం' అనే కార్యక్రమంలో భాగంగా మండల ప్రజలకు, ప్రయాణికులకు రోడ్డు ప్రమాదం గురించి తెలిసేలా అవగాహన కల్పించారు. అనంతరం ప్రయాణికులతో ఏర్పాటు చేసిన పోగ్రామ్ లో రోడ్డు ప్రమాదాలపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ కె.కిరణ్ పాల్ స్థానిక పోలీస్ శాఖ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం గుంజిలీ గ్రామంలో లబ్ధిదారులకు సర్పంచ్ గోపు గోపి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సుమన్,అనిఫ్,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. గ్రామంలోని శెట్పల్లి నర్సరీ నుండి ఏడిప్పల వరకు ఉపాధి హామీ కూలీలతో ఫార్మేషన్ రోడ్డు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఫార్మేషన్ రోడ్డును ఉపాధి కూలీలతో సక్రమంగా చేపట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మన్నె బాలయ్య, పంచాయతీ కార్యదర్శి రవి,ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు శివరాం,మేట్ సాయగౌడ్,కూలీలు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 పురస్కరించుకుని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన కామారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము ప్రాంగణంలో అన్ని శాఖల మహిళా ఉద్యోగులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ మరియు మధుమోహన్ ముఖ్య అతిథులుగా హాజరు కావడం జరిగింది. ఇట్టి టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 కార్యక్రమంలో భాగంగా మహిళా ఉద్యోగులు వేసిన ముగ్గులకు గాను మొదటి బహుమతి శాంభవి శాంతి విద్యా శాఖ వారికి, ద్వితీయ బహుమతినీ రోజా రాణి మరియు రవళి రెవెన్యూ శాఖ అదేవిధంగా గౌతమి అరుణ మత్స్యశాఖ వారు గెలుచుకోవడం జరిగినది. అదేవిధంగా తృతీయ బహుమతిని ప్రియాంక, పద్మ, ఆడిట్ చీఫ్ ప్లానింగ్ శాఖ



పొందడం జరిగింది.

టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు 2026 కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగుల ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందదాయకమని అదేవిధంగా మహిళా ఉద్యోగులు అన్ని రంగాల్లో ముందు ఉండి జిల్లా కార్యాలయాల్లో వారి పనులను సంతృప్తికరంగా నిర్వహించుకుని జిల్లాకు మంచి పేరును తీసుకురావాలని కోరడం జరిగినది..

అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ఉద్యోగులకు అభినందించి జిల్లా ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ గారు మాట్లాడుతూ టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహించడం ఒక మంచి సాంప్రదాయమని మరియు ముగ్గుల పోటీలలో పాల్గొన్నటువంటి ఉద్యోగులకు అదేవిధంగా జిల్లా ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.. ఇట్టి కార్యక్రమంలో.. జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి.. కార్యదర్శి ముల్క నాగరాజు.. కోశాధికారి ఎం దేవరాజు.. ఉపాధ్యక్షులు రాజ్యలక్ష్మి ఎంసీ పోచయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్.. కల్చరల్ సెక్రటరీ రాజ్ కుమార్.. వారి కార్యవర్గ సభ్యులు.. మరియు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ పోయినా1912 కు కాల్ చేయండి

**- ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రజా బాట - విద్యుత్ ఏ ఈ వెంకటస్వామి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం విద్యుత్ ఏఈ వెంకటస్వామి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు వచ్చిన రెప్పపాటు అంతరాయం లేకుండా అవసరమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని విద్యుత్ ఏ ఈ వెంకటస్వామి మంగళవారం తెలిపారు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రజాబాట నిర్వహించారు అందులో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు. ఎలాంటి. విద్యుత్ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామన్నారు. వినియోగదారులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తినా వెంటనే 1912 టోల్ ఫ్రీ నంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చెయ్యాలని వెంటనే విద్యుత్ సిబ్బంది అక్కడికి చేరుకుని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ జగదీష్, శశికాంత్ రెడ్డి ఫోర్ మెన్ గంగాధర్ విట్టల్ రావు మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## పిహెచ్ సిని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**సూర్య కమ్మర్ పల్లి**



కమ్మర్ పల్లి మండలం చౌటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు సిబ్బంది, హాజరు పట్టిక మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. అదేవిధంగా అమ్మ ఒడి కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ కాన్పు లను పరిశీలించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారిని డాక్టర్ స్పందనని ఆదేశించారు. మహిళా ఆరోగ్య కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని మరియు సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ స్పందన, ఆరోగ్య విస్తరణ అధికారి సత్యనారాయణ, ఆరోగ్య పర్యవేక్షకులు స్వరూప మరియు పద్మ, వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలో పలు అభివృద్ధి పనులపై సమావేశం

**- చైర్ పర్సన్ రజిత వెంకటరెడ్డి**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై మార్కెట్ కమిటీ డైరెక్టర్ లతో చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ విషయం మార్కెట్ కమిటీకి రైతు బజార్ నిర్మించడం, కొరకు కృషి చేయడం తోపాటు ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ పరిధిలో ఈ మూడు మండలాల గోదాములకు మరమ్మత్తులు చేయడమే కాకుండా మార్కెట్ కమిటీ యార్డులో సిసి రోడ్డు నిర్మాణం కోసం పలు తీర్మానాలు చేసినట్లు దానికి డైరెక్టర్లు ఆమోదం తెలిపారని తెలియజేశారు ఈ మార్కెట్ కమిటీ సమావేశంలో డైరెక్టర్లు, నాగం శంకరయ్య, గంగారెడ్డి, అజీమ్, నాగేశ్వర్, కంచర్ల శ్రీనివాస్, ముప్పిడి హరి నారాయణ, పూల్ సింగ్ ,నగేష్, గోపాల్, లక్ష్మణ్, కార్యదర్శి ఎస్ శ్రీనివాస్ తో పాటు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు కల్పించిన ఎస్ ఐ సుహాసిని

**సూర్య బాల్కొండ /మెండోరా**



నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు రోడ్డు భద్రత లో భాగంగా పోలీసు సిబ్బంది తో మెండోరా ఎస్సై సుహాసిని పోచంపాడు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో కొన్ని వేల మంది రోడ్డు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారని , ఎస్సై తెలిపారు. వాహనాలు నడిపేటపుడు హెల్మెట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనం నడపడం, ట్రిపుల్ రైడింగ్, సీటు బెల్ట్ ధరించకపోవడం, అతివేగంగా వాహనం నడపడం, మైనర్ లకు వాహనాలను ఇవ్వడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని కావున అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు నివారించడంలో సహకరించాలని కోరారు. ప్రోగంలో పోచంపాడు గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు , రోడ్డు ప్రమాదాలు నివారించడం లో అందరు భాగం కావాలని ఎస్సై అందరిచేత వాగ్దానం చేయించారు.

## గృహజ్యోతి లబ్ధిదారుల ఇళ్ల వద్దే విద్యుత్ అధికారుల అవగాహన కార్యక్రమం...,!

**- విద్యుత్ ఏ ఈ వెంకటస్వామి**

**సూర్య ఎల్లారెడ్డి**



విద్యుత్ ఏ ఈ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు అందులో భాగంగా పట్టణ కేంద్రంలోని ఆయా వాడలలో వున్న విద్యుత్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఉచిత విద్యుత్తు గురించి గృహ వినియోగదారులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గృహ జ్యోతి వినియోగదారులతో విద్యుత్ ఏ ఈ వెంకటస్వామి మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగా, గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు మీ కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. అని అన్నారు మీరు వాడిన విద్యుత్ బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లిస్తోందనీ ఇప్పుడు విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బును పిల్లల చదువు, ఆరోగ్యం , కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవాలని కోరారు. మీ కుటుంబంతో పాటు రాష్ట్రంలోని సుమారు 52,82,498 కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లుల ద్వారా లబ్ది పొందుతున్నారని ఈ పథకం ప్రారంభం నుండి నేటి వరకు ప్రజలు చెల్లించాల్సిన సుమారు రూ. 3.593 కోట్లు ప్రభుత్వం పూర్తిగా భరించి లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థలకు నేరుగా చెల్లించుతుందని.

ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం అని అన్నారు. అనంతరం విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్స్ శశికాంత్ రెడ్డి, జగదీష్ ను మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందనీ. ఈ కార్యక్రమంలో లైన్స్పెక్టర్, జగదీశ్వర్, శశాంత్ రెడ్డి, ఫోర్ మెన్ గంగాధర్, విఠల్ రావు, విద్యుత్ సిబ్బంది, పాల్గొన్నారు

## ఇస్రోజివాడి క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి.

**సూర్య కామారెడ్డి టౌన్.**



కామారెడ్డి ఇస్రోజివాడి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదిగా ఆవిష్కరించారు, ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అప్పుడే మానసిక, శరీరకంగా ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. యువతతో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ఇలాంటి టోర్నమెంట్లు మరిన్ని ఏర్పాటు చేయాలని ఎల్లవేళలా మీకు నా సహా సాగరాలు ఎల్లప్పుడూ ఉంటాయని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, గడ్డమీది మహేష్, గౌరు నవీన్ కుమార్ కామారెడ్డి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, ప్రణీత్, అజీజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ శ్రీరామరక్ష

**- మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్.**

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేవైఎం నాయకులు బిజెపి పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ గారి నాయకత్వమే శ్రీరామరక్ష అని చెప్పి నమ్మి బిఆర్ఎస్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ ఆధ్వర్యంలో గంప గోవర్ధన్ గారి చేతుల మీదుగా బొంబాయి సాయి ప్రమోద్ రెడ్డి వాళ్ళ మిత్ర బృందానికి బిఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారులు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఈ మోసాన్ని చూసి బిజెపి కాంగ్రెస్ పార్టీలో చెందినటువంటి యువకులు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు తెలంగాణ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ బిఆర్ఎస్ అని అన్నారు రాబోవు రోజుల్లో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువకులందరినీ సమీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు చెలిమెల భాను ప్రసాద్ ఉపాధ్యక్షులు గడికింది చంద్రకాంత్ కోశాధికారి సాయి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మాజీథ్ యూత్ నాయకులు బాబా గౌడ్ సమీర్ సాయి బషీర్ అమాన్ తో పాటు 20 మంది బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

## విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకె ప్రజా బాట

**సూర్య రెంజల్**

విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకై ప్రజా బాట కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఏడి ప్రభాకర్ అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని దూపల్లి గ్రామంలో సర్పంచ్ ధనురి నర్సవ్వ అబ్బయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో పలు వీధులలో పర్యటించి, కాలనీవాసులకు విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గ్రామస్థాయిలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకై కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ వల్ల సమస్యలు ఉన్నవారు అధికారులకు తెలిపి వాటిని పరిష్కారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్లు భూమేష్, ఎండి అజర్, ఎస్ఎల్ఐ లింగం, లైన్ ఇన్స్పెక్టర్లు గోపీచంద్, సాయిలు, లైన్మెన్లు మురళి, శ్రీనివాస్, ఏఎల్ఎంలు మగ్గదుం, విద్యాసాగర్, వార్డ్ సభ్యులు అజయ్, లక్ష్మయ్య, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీకి విశేష స్పందన...!

**- భారీ సంఖ్యలో హాజరైన యువతులు. - మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ చేతుల మీదుగా మీదుగా బహుమతులు.!**

**సూర్య ఎల్లారెడ్డి**

బారాస పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని బస్ డిపో ప్రాంగణంలో నిర్వహించిన ముగ్గుల పోటీకి మహిళలు, యువతుల నుండి విశేష స్పందన లభించింది. ఈ ముగ్గుల పోటీల్లో యువతులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. అందమైన రంగవల్లులు వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ.... తక్కువ సమయంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలకు మంచి స్పందన లభించిందని, వచ్చే సంవత్సరం భారీ స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మహిళల పట్ల బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కృతజ్ఞతా భావంతోనే ఉంటుందన్నారు. తమ ప్రభుత్వ



హయాంలో కూడా మహిళలకు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినట్లు ఆయన గుర్తు చేశారు. అనంతరం ముగ్గుల పోటీలోని విజేతలు నవనీత, మౌనిక,, వినోదిని, బహుమతులను అందజే శారు. మొదటి, రెండవ, మూడవ విజేతలకు పట్టుచీరలు అందజేయడం తో పాటు మిగతా పోటీల్లో పాల్గొన్న లింగంపేట నాగిరెడ్డిపేట మండలాలకు చెందిన, పి కవిత, విజయ, సుశీల తో పాటు ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమ తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్, మండల అధ్యక్షుడు జలంధర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, లింగం పేట్ మండల మాజీ ఎంపీపీ ముదం సాయిలు , నాగిరెడ్డి పేట మాజీ జడ్పి టిసి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి ,కౌన్సిలర్లు భూమి గారి రాము, సాయిలు, నాయకులు శ్రవణ్ కుమార్, పృథ్వీరాజ్, సురేందర్, అరవింద్ గౌడ్, యువ నేత బబ్లు, దయాకర్, నియోజకవర్గం లోని ఆయా మండలాలకు చెందిన బీఆర్ ఎస్ పార్టీ నాయకులు తానాజీ రావు, ముధం సాయిలు, కపిల్ రెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా కార్యక్రమాల ప్రారంభం..

**సూర్య రాజంపేట**



రాజంపేటలో రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం రాజంపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ప్రజలు, యువతకు రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిసిఆర్బి సీఐ మురళి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. అలాగే సైబర్ నేరాల నుంచి రక్షణకు బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎవరికీ చెప్పకూడదని, మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సోషల్ మీడియాలో అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని పోలీసులు సూచించారు.

## పలు వార్డులో నూతన సిసి రోడ్లను ప్రారంభించిన...ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని 20,21,22,23 వార్డ్ బొంబాయి కాలనీ, రాజీవ్ కాలనీ లో నూతనంగా సీసీ రోడ్లను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, సత్యం, యూనుస్, ప్రసాద్, వార్డ్ ప్రజలు, మహిళలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలు తప్పనిసరి.

**- వెంకంపల్లి గ్రామంలో జొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని వెంకంపల్లి గ్రామంలో రైతు పొలంలో సాగుచేసిన జొన్న పంటను మంగళవారం స్థానిక మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో సాయికిరణ్ మాట్లాడుతూ... మండలంలో యాసంగిలో సుమారు 500 ఎకరాల్లో జొన్నను పంటను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. పంటలో కాండం తొలిచే పురుగు ఆశించడాన్ని గమనించారు. నివారణకు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతుకు సూచించారు. మోతాదుకు మించి రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులను వాడరాదని అన్నారు. సేంద్రియ ఎరువులను వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో.

**సూర్య , నాగిరెడ్డి పేట్,**



మండలంలోని లింగంపల్లి గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను మంగళవారం స్థానిక ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి సకాలంలో బిల్లులను పొందాలని తెలిపారు. నిర్మాణాలు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అనిత గోపాల్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి వనజ,ఫీల్డ్ అసిస్టెంట్ అంజయ్య,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

**సూర్య మాక్లూర్**



తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివదర్ రెడ్డి,నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఆదేశాల మేరకు మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా “అరైవ్,అలైవ అనే ప్రోగ్రాం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆలూరు మండలం కల్లెడ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామస్తులకు రోడ్డు భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. అందులో భాగంగా హెల్మెట్ ధారణ,మద్యం సేవించి వాహనాలు నడపకూడదని,ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు గల కారణాల గురించి వివరించడం జరిగింది. తర్వాత గ్రామస్తులు అందరితో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుస్మిత,వార్డు మెంబర్లు,గ్రామ పోలీసు అధికారి విజయ్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి**

**సూర్య,లింగంపేట్**



ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పకుండా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి రైతులకు సూచించారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు ఇబ్బందులు లేకుండా రైతులకు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. రైతు గుర్తింపు కార్డుల ప్రక్రియను వేగవంతం చేయాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రాకేష్,రైతులు,తదితరులు ఉన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ఉద్యోగులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం షెడ్యూలు కులాల అభివృద్ధి ,గిరిజన సంక్షేమ దివ్యాంగుల, వయోవృద్ధుల సాధికారిక శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని తెలంగాణ సచివాలయంలో తెలంగాణ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలిసి సమస్యలను వివరించారు. గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్న తమకు న్యాయం జరగడం లేదని చాలీచాలని వేతనాలతో జీవితాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సి ఆర్ పి లకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఈ విషయాన్ని మానవత దృక్పథంతో వేతనాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిసిఆర్పిఏ అధ్యక్షులు తిరందాస్ సంతోష్ కుమార్ ,కార్యదర్శి కొత్త కాపు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ముఖ్య సలహాదారులు బి.శ్రీధర్ కుమార్, కె.భాస్కర్,డి. శరత్ కుమార్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మకు అక్షరాభ్యాసం పై శిక్షణ.

**సూర్య నాగిరెడ్డి పేట్**



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సంఘం అధ్యక్షులకు, గ్రామ సంఘాల సహాయకులకు మండల సమాఖ్య కేంద్రంలోఅబశ్రీశ్రీఅబశ్రీశ్రీ మంగళవారంఅబశ్రీశ్రీ అమ్మకు అక్షరాభ్యాసం నిర్వహణ పై శిక్షణను ఇచ్చినట్టు ఇన్చార్జి ఐకెపి ఏపీఎం రాం నారాయణ గౌడ్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలందరికీ అక్షరం తెలిసి ఉండాలనే ఉద్దేశంతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు తెలిపారు. సంఘంలోని ప్రతి మహిళకు అక్షరం నేర్పించాలనేదే తమ లక్ష్యమని , సంఘంలోని ప్రతి మహిళను అక్షరాస్యులుగా మార్చేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లు దుర్గా , సంగీత , సీసీలు దత్తు, రమేష్,నారాయణ,రషీద్, రవి ,అకౌంటెంట్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మెంగారం కేకేవై రోడ్డుపై చిరుత సంచారం

**- భయాందోళనలో ప్రయాణికులు**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మెంగారం గ్రామ సమీపంలోని కేకేవై రహదారిపై చిరుత సంచరిస్తూ ప్రయాణికులను బహిందోళనకు గురిచేస్తుందని వివిధ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో చిరుత సంచరిస్థు ఉండడంతో పరిసర గ్రామాల ప్రజలు భయాందోళన గురవుతున్నారు. సోమవారం తెల్లవారుజామున మెంగారం శివారు ప్రాంతంలో కేకేవై రోడ్డుపై వాహనదారులకు కనిపించడంతో వారు చిరుతను దూరం నుండి చరవాణిలో బంధించారు. లింగంపేట్ నుంచి ఎల్లారెడ్డి,ఎల్లారెడ్డి నుండి లింగంపేట్ కు రావాలన్న వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. చిరుతను బంధించే విధంగా అటవీ విశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు..!

**- కబడ్డీ ఆడిన ప్రోత్సహించిన డిఎస్పి శ్రీనివాసరావు**

**సూర్య ఎల్లారెడ్డి**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎల్లారెడ్డి మండలం మాచాపూర్ (పెద్దారెడ్డి) గ్రామంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గంగవ్వ, పాలకవర్గ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి ఈ క్రీడా వేడుకలు ప్రారంభించారు. డీఎస్పీ శ్రీనివాసరావు స్వయంగా మైదానంలోకి వెళ్లి కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరచడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పోటీల్లో మొత్తం 24 కబడ్డీ జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.15,555/- నగదు, రెండో బహుమతిగా రూ.8,888/- అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బొజ్జ మహేష్,ఎస్సై2 సుబ్రహ్మణ్య చారి, మాజీ సర్పంచ్ నారా గౌడ్, నర్సింహారెడ్డి, మండల మైనారిటీ ఉపాధ్యక్షులు యం.డి. యాసిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల ఇంచార్జ్ జక్కుల సంతోష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎల్లారెడ్డి మండల ఇన్చార్జి జక్కుల సంతోష్ కుమార్ మంగళవారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లోని స్వగృహం కి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం శాలువాతో సన్మానించి పూలబోకేను అందజేశారు ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల లో నీ గ్రామ సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు అందుకు ఎమ్మెల్యే మదన్మోహన్ సానుకూలంగా స్పందించారు ఆయన వెంట వెల్లుట్ల కాంగ్రెస్ కార్యకర్తలు రవి, పందరి, గౌతమ్, తదితరులు ఉన్నారు.